ప్రజల మాట ప్రగతి బాట

# మేడ్చల్ నియోజకవర్గం



బోడుప్పల్ పరిధి చెంగిచర్లలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి. చిత్రంలో మంద సంజీవరెడ్డి



మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బాసరేగడి కాంగ్రెస్ కార్యకర్తలు

# మేడ్చల్ గడ్డ..బీఆర్ఎస్ అడ్డా..

- భారీ మెజార్టీతో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- మంత్రి చామకూర మల్లారెడ్డి
- అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో భారీగా చేరికలు



అన్నోజిగూడలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**మేడ్చల్/ఘట్‌కేసర్/బోడుప్పల్, నవంబర్ 1 :** మేడ్చల్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా...బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్ కార్పొరేషన్, పోచారం, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీగా బుధవారం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలో తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు.సాగునీరు, తాగునీరు, సీసీ రోడ్లు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డు తదితర మౌలిక వసతులు కల్పించిందని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకుందని తెలిపారు. బీఆర్ఎస్ కంటే ముందుకు పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండగా చేసేందేమి లేదన్నారు. కండ్ల ముందు అభివృద్ధి, సంక్షే మం కన్పిస్తుంటే ప్రజలెలా కాంగ్రెస్‌ను నమ్ముతారని ప్రశ్నించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ సంక్షేమాన్ని కొనసాగిస్తారని తెలిపారు. రూ.400కే సిలిండర్, రూ.15లక్షల ఆరోగ్య బీమా, రూ.5వేలకు ఆసరా పింఛన్లుపెంపు,రూ.5లక్షల బీమా తదితర సంక్షేమ పథకాలు అమలు అవుతాయని తెలిపారు. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై తండాపతండాలుగా బీఆర్ఎస్ చేరుతున్నారని తెలిపారు. యువత, మహిళలు కూడా స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌కే సాధ్యమన్నారు.

## వందలాది మంది చేరిక

పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి, చైర్మన్ బి.కొండల్‌రెడ్డిల ఆధ్వర్యంలో రాజునాయక్, విక్రమ్ ముదిరాజ్‌తో పాటు సుమారు 600 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు చామకూర భద్రారెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.బాలేశ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నోజిగూడలోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి శివాస్ ఫంక్షన్ హాల్ వరకు యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. బోడుప్పల్ నగరపాలకసంస్థ పరిధిలోని చెంగిచర్ల 2వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో వివిధ పార్టీలకు చెందిన 100మంది గులాబీ గూటికి చేరుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు జంగయ్యయాదవ్, చందర్‌గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాలకృష్ణ, నాయకులు రవిగౌడ్, ఉప్పరి విజయ్, మోతెరాజు, శత్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ భాసరేగడికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కౌన్సిలర్ రాజకుమారిసుధాకర్ ఆధ్వర్యంలో శామీర్‌పేట మండలం ఆలియాబాద్‌లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేశారు. చేరిన వారిలో పులి అశోక్, వెంకటేశ్, ఆరోగ్యం, తేజ, బాలు, బాలస్వామి, వంశీ, తరుణ్, అరవింద్, అభి, కార్తీక్, , ప్రశాంత్, విజయ్, ఎస్.ప్రశాంత్ ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు మండల సంజీవ గౌడ్, వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, ఫిలిప్స్, కౌన్సిలర్ బేరి బాలరాజు, భాస్కర్ రెడ్డి, మత్యాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



గజమాలతో మంత్రికి స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తులు.




శామీర్‌పేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ కిరాణా దుకాణంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు, పార్టీ అధ్యక్షుడు రవి, వార్డు సభ్యులు, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు



బోడుప్పల్‌లో మటన్‌షాపు నిర్వాహకున్ని ఓటు అభ్యర్థిస్తున్న 19వ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బొమ్మక్ విశ్వనాథ్, పార్టీ శ్రేణులు

## ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు



శామీర్‌పేట: మూడుచింతలపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి

**శామీర్‌పేట,నవంబర్1:** ప్రజాశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుందని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ప్రచారం కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, లాల్‌గడి మలక్‌పేట, జగ్గంగూడ తదితర గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు జాము రవి, ఆంజనేయులు, కృపాకర్‌రెడ్డి, విష్ణు వర్ధన్‌రెడ్డి, ఇస్తారి, ఎంపీటీసీ నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చిత్తాగౌడ్, యూత్ అధ్యక్షుడు నీరజ్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, గోపాల్, ప్రభాకర్, రవీందర్‌రెడ్డి, మురళిగౌడ్, నర్సింహ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజబొల్లారంలో బీఆర్ఎస్‌కార్యాలయం ప్రారంభం



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నేతలు

**మేడ్చల్ రూరల్, నవంబర్ 1:** మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆ గ్రామ పార్టీ నేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దర్శన్, గ్రామ ఉప సర్పంచ్ నారాయణ, నాయకులు లక్ష్మీనారాయణ, బాబు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డి గెలుపు ఖాయం



కీసరలో ఇంటింటికి తిరిగి మల్లారెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

**కీసర, నవంబర్ 1:** ఎన్నికల్లో మేడ్చల్ నుంచి మంత్రి మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని సర్పంచ్ మాధురి వెంకటేశ్ అన్నారు. కీసరలోని పలు బస్తీలో సర్పంచ్ మాధురి వెంకటేశ్, ఎంపీటీసీ నారాయణశర్మ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

## ఇంటింటికీ తిరుగుతూ..ఓటు అభ్యర్థిస్తూ..

**మేడ్చల్, నవంబర్ 1:** మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి చామకూర మల్లారెడ్డికి మద్దతుగా మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నేతలు బుధవారం మేడ్చల్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ మేడ్చల్ పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు మంత్రి మల్లారెడ్డి ఎంతో కృషి చేశారని, సొంత నిధులను కూడా వెచ్చించారని ఓటర్లకు వివరించి, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.



మేడ్చల్‌లో మహిళలతో కలిసి ఓ కిరాణా దుకాణంలో ఓటు అభ్యర్థిస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి